31వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శనివారం, నవంబర్ 14 , 2026 పేజీలు : 8

నేర నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 13: నేర నియంత్రణ, శాంతి భద్రత పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారీ క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాలు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, చార్జిషీట్లు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారుల భద్రత తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు-మిగతా 2లో



కొండగట్టులో చందనోత్సవం - మహాసంప్రోక్షణ

60 ఏళ్ల తర్వాత స్వామివారి నిజరూప దర్శనం

చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 13: జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం కొండగట్టులో ఈ నెల 15 నుంచి 20 వరకు చందనోత్సవం (సింధూర తొలగింపు) – మహాసంప్రోక్షణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో అంజనా రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దాదాపు 60 సంవత్సరాల నుంచి ప్రతి మంగళ, శనివారాల్లో స్వామివారికి సింధూరం వేస్తూ వస్తున్నారని, ఈసారి చందనోత్సాదనం పేరిట సింధూర తొలగింపు, వివిధ హోమాలు, జపాలు, పారాయణాలు, ఇద్దరు జీయర్ స్వాములచే సంప్రోక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు అరుదైన స్వామివారి నిజరూప దర్శన భాగ్యం లభిస్తుందన్నారు.కార్యక్రమ వివరాలను ఆయన వివరించారు. నవంబర్ 15న స్వస్తివాచనం, బాలాలయ కుంభావాహనం, సింధూర ఉత్సాదనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, నవంబర్ 16–19 -మిగతా 2లో

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా

- గ్రామాలు, పట్టణ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలు
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



చురకలు ప్రతినిధి కరీంనగర్, నవంబర్ 13 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబం ధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు.ఇందిరమ్మ కు టుంబ జీవిత బీమా పథకం సన్నద్ధతపై శుక్రవారం హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రణాళిక శాఖ, ఆర్థిక సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధి కారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లా డుతూ.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దేశంలోనే వినూత్నమై నదని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభు త్వం ఈ పథకాన్ని రూపొందిం చిందని తెలిపారు. కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా తెలంగాణలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొ న్నారు. ఈ పథకం ద్వారా కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించనున్నట్లు తెలిపారు.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభిస్తారని, అదే రోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ప్రారంభిస్తారని తెలిపారు. ఈ నెల 14వ తేదీన జవహర్‌లాల్ నెహ్రూ జయంతి నుంచి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ప్రారంభించాలని సూచించారు. రాష్ట్రంలో నిర్వహించిన తాజా కులగణన సర్వే ద్వారా కుటుంబాలకు సంబంధించిన వివరాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.ప్రత్యేక నమోదు కేంద్రాలు ఈ నెల 19వ తేదీన ప్రతి గ్రామం, మున్సిపల్ పరిధిలో వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి కుటుం బాల వివరాలు సేకరించాలని ఆదేశించారు. ప్రతి-మిగతా 2లో

చెరువుల పరిరక్షణే ధ్యేయంగా అభివృద్ధి పనులు

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 13 : చెరువుల పరిరక్షణే ధ్యే యంగా భావితరాల అవసరాలను దృష్టి లో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపట్టా లని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం అమృత్ 2.0 పథకం కింద చింతకుంట చెరువులో మురుగునీరు కలవకుండా శాశ్వత పరిష్కారం, పరిసరాల అభివృద్ధి పనుల కు సంబంధించి మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ తో కలిసి చింతకుంట చెరువు, గ్రేవ్ యార్డ్ ప్రాం తాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చొరవతో అమృత్ 2.0 కింద మోతె చెరువు, చింతకుంట చెరువు, రాయికల్ పెద్ద చెరువు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని, చెరువుల సహజ స్వరూపాన్ని కాపాడుతూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా పనులు చేపడతామన్నారు. గతంలో మున్సిపాలిటీలో దీర్ఘకాలం అధికారంలో ఉన్న సీనియర్ నాయకులు చెరువుల పరిరక్షణపై శ్రద్ధ చూపలేదని, వారి నిర్లక్ష్యం వల్ల డ్రైనేజీలపై నిర్మాణాలు, బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలు వచ్చి చెరువులు దుర్భర పరిస్థితికి చేరాయని విమర్శించారు. బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎల్.ఎల్. గార్డెన్స్ నుంచి ధన్వంతరి ఆలయం వరకు 21 అడుగుల రోడ్డు నిర్మాణాన్ని కొందరు అడ్డుకుని పట్టణ అభివృద్ధికి ఆటంకం కలిగించారన్నారు. అమృత్ 2.0లో రాష్ట్ర వాటా 67 శాతం , కేంద్ర వాటా 33శాతం అని, అయితే జీఎస్టీ రూపంలో 18 శాతం తిరిగి కేంద్రానికి వెళ్తుందని, కేంద్ర వైఖరి విత్తు వేసి పొత్తు కలిసినట్లు ఉందని వ్యాఖ్యా నించారు. చింతకుంట చెరువు ఇప్పటికే మినీ -మిగతా 2లో

మోడల్ స్కూల్లో మౌళిక వసతులకు 10 లక్షల ఎంపీ నిధులు



చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 13 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె లోని మోడల్ స్కూల్ విద్యార్థుల సౌఖ్యార్థంవిశాఖ చారిటబు ల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎంపీగద్దంవంశీకృష్ణశుక్రవారం50 బెంచీలను అందజేశారు. ఈ సంద ర్భంగా పాఠశాలకు విచ్చేసిన ఎంపీ కి స్కూల్ యాజమాన్యం,విద్యార్థులు ఘనం గా స్వాగతం పలికారు. సమావేశంలో ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ కుమ్మరి పల్లె మోడల్ స్కూల్ లోని వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.స్కూల్ కు ఆటస్థలం కావాలని విద్యార్థు లు కోరగా,జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి గ్రౌండ్ స్థలంఏర్పాటుకు కృషిచేస్తానన్నారు. అదనపు తరగతి గదులతో పాటు మరికొన్ని సమస్యలు దృష్టికి తీసుకురాగా, మౌలిక సదు పాయాలకల్పనకు ఎంపీలాడ్స్ నుంచి 10లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు ఎంపీ ప్రకటించారు. నిరు పేద ఇన్నో వేషన్ క్రియేటర్ వెంకటేష్ అనే విద్యార్థికి 25 వేల ఆర్థిక సాయం అందజేస్తాననిహామీఇచ్చారు. విద్య తమ ప్రాథమిక హక్కని కాక వెంకటస్వామి ఎప్పుడు చెప్పేవారని విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి తల్లి దండ్రుల ఆశయాలు నెరవేర్చాలని విద్యార్థులకు-మిగతా 2లో

ప్రీ ప్రైమరీ విద్యను సద్వినియోగం చేసుకోవాలి



చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 13 : అంగన్వాడీలో అందించే ప్రీ ప్రైమరీ విద్యను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం రాయికల్ మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో నాలుగవ అంగన్వాడి కేంద్రంలో జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అంగన్వాడి కేంద్రంలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల ప్రాముఖ్యత గూర్చి గర్భిణీలకు తల్లులకు వివరించారు.ఆరు నెలల నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి అంగన్వాడి సెంటర్లో అందించి పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడి ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి చిన్నారులకు మెరుగైన విద్యను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాఘవులు,అంగన్వాడీ ఉపాధ్యాయులు సువర్ణ, బుజ్జమ్మ, సుజాత, అనురాధ,రమ్య, గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ



చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 13 : వీణవంక మండల కేంద్రంలో మోటం శ్రీనివాస్ – లక్ష్మి దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో శుక్రవారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు మోటం శ్రీనివాస్ పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం



చురకలు (పెద్దపల్లి జిల్లా ప్రతినిధి) కమాన్‌పూర్ నవంబర్ 13 : కమాన్ పూర్ మండలంలో శనివారం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనుందని కమాన్ పూర్ సర్కిల్ ఏఈ తూర్పాటి స్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కమాన్ పూర్ సబ్‌స్టేషన్ మరియు రొంపికుంట సబ్ స్టేషన్ లలో సబ్‌స్టేషన్ మరమ్మతుల దృశ్య ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు మరమ్మతు పనులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీంతో గుండారం జూలపల్లి పేరపల్లి , రొంపి కుంట, నాగారం, లింగాల, గొల్లపల్లి రాజాపూర్ తదితర గ్రామాల్లో విద్యుత్కు అంతరాయం ఏర్పడడం ఉందని దీనికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

చెరువుల పరిరక్షణే ధ్యేయంగా అభివృద్ధి పనులు

మొదటి పేజీ తరువాయి.... ట్యాంక్ బండ్ గా వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పార్కులు, నిమజ్జన సదుపాయాలతో అభివృద్ధి చెందిందని, మురుగునీరు కలవకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. చెరువుల పరిరక్షణ భూగర్భ జలాలు, పర్యావరణ సమతుల్యత, గంగపుత్రుల జీవనోపాధికి కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గజంగి నందయ్య, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, ఈఈ ఖాన్, కౌన్సిలర్లు బొల్లారపు స్వప్న, రజియొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి...

మొదటి పేజీ తరువాయి.... గ్రామం, పట్టణంలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ప్రజలకు పథకంపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ.. కుటుంబానికి సంబంధించిన జీవిత బీమా కవరేజీ కుటుంబ సభ్యుల వివరాలను కచ్చితంగా సేకరించాలని సూచించారు. దరఖాస్తులో జిల్లా, మండలం, గ్రామం లేదా వార్డు వివరాలతో పాటు బీమా పొందే వ్యక్తి పేరు, తండ్రి లేదా భర్త పేరు, లింగం, ఆధార్ ప్రకారం పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ నమోదు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి ఆధార్ నంబర్లు కూడా సేకరించా లని సూచించారు. కుటుంబానికి సంబం ధించిన జీవిత బీమా కవరేజీ కోసం 18 నుంచి 59 సంవత్సరాల వయసు గల కుటుంబ సంపాదన సభ్యుల వివరాలను కచ్చితంగా సేకరించాలని సూచించారు. నామినీ పేరు, సంబంధం, ఆధార్ వివరాలతో పాటు ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలుగా ఉంటే వారికి కేటాయించే వాటా వివరాలను నమోదు చేయాలని తెలిపారు.దరఖాస్తుల డిజిటలైజేషన్‌లో పొరపాట్లకు తావు ఇవ్వద్దని, సేకరించిన దరఖాస్తులను డిజిటలైజేషన్ చేసి, సంతకం చేసిన స్కాన్ ప్రతులను బీమా సంస్థకు పంపించాలని సీఎస్ సూచించారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనిచేసి ప్రతి అర్హత ఉన్న కుటుంబానికి బీమా రక్షణ కల్పించేలా వివరాల సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, దరఖాస్తుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే డీఆర్డీఓ గీత డిపిఓ జగదీశ్వర్ జెడ్పిసిఈఓ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి.... ప్రాధాన్యత ఇవ్వాలని, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారం, సాక్ష్యాధారాల సేకరణ, సీసీటీఎన్ఎస్ అప్ డేషన్, ఈ-సాక్ష్య, ఈరాడ్ యాప్ ల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కోర్టుల్లో కన్విక్షన్ రేటు పెంచాలని, విజిబుల్ పోలీసింగ్ పెంచాలని, సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోక్సో, గ్రేవ్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా ఉంచాలని, రోడ్డు ప్రమాద నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. పీఎం – రహత్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విధుల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, రవి కుమార్, ఇన్ స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, రామ్ నర్సింహా రెడ్డి, సుధాకర్, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో మౌళిక వసతులకు
10 లక్షల ఎంపీ నిధులు

మొదటి పేజీ తరువాయి.... సూచించారు.చదువులో జగిత్యాల జిల్లాను అగ్రగామి గా నిలపాలని .దేశ, రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య,వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని,రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.స్టూడెంట్స్ కు మిడ్ డే మీల్స్ అందిస్తున్నారని,కాక గ్రోత్ ఫండ్ రిలీజ్ చేయడం జరిగిందని, స్టార్టప్ ఇన్నోవేటి వ్ ఐడియాలతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని ఎంపీ వంశీకృష్ణ కోరారు.దాదాపు రెండు గంటల పాటు ఎంపీ విద్యార్థులతోగడిపినమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనంచేశారు.కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఆమని, తహశీల్దార్ శేఖర్, మండల విద్యాధికారి,ప్రభాకర్ ప్రిన్సిపాల్, సందీప్ రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

కొండగట్టులో చందనోత్సవం

మొదటి పేజీ తరువాయి.... వరకు యాగశాల పూజలు, అరణి మథనం, అగ్నిప్రతిష్ట, వేద పారాయణం, పంచగవ్య స్నపనం, మూలమంత్ర హోమాలు, శయ్యాధివాసం, జీయర్ స్వాముల ఆగమనం, నవంబర్ 20న శాంతి హోమాలు, మహా పూర్ణాహుతి, మహాకుంభ సంప్రోక్షణం, ఆచార్య సన్మానం ఉంటుందని తెలిపారు. నవంబర్ 20 నుంచి డిసెంబర్ 29 వరకు 40 రోజుల పాటు స్వామివారి నిజరూప దర్శనం ఉంటుందని, డిసెంబర్ 29న మండలాభిషేకంతో తొలివిడత చందన లేపనం నిర్వహిస్తారని, ఆ తర్వాత యథావిధిగా చందన సమర్పణ కొనసాగుతుందని తెలిపారు. భక్తులు ఈ అపూర్వ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేదల ఆశలకు అనుగుణంగా
కాంగ్రెస్ పాలన



చురకలు విలేఖరి తిమ్మాపూర్ నవంబర్ 13 : ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో తిమ్మాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 172 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని, ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. తెలంగాణను గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ వారి సొంతింటి కలను సాకారం చేస్తున్నామని తెలిపారు.

తిమ్మాపూర్ మండలంలో తొలి విడతలో 643 ఇళ్లు మంజూరు చేయగా, తాజాగా 172 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేసుకోవాలని సూచించారు. గడువులోగా నిర్మాణాలు చేపట్టని పక్షంలో మంజూరును రద్దుచేసి ఇతర అర్హులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణ బిల్లుల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిర్మాణ దశలను బట్టి ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు పేదలకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ఆరోగ్యశ్రీతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అందుతున్న ఆర్థిక సాయం పేద కుటుంబాలకు భరోసానిస్తోందన్నారు.

మెట్‌పల్లిలో నేడే మెగా జాబ్ మేళా

చురకలు విలేకరి,మెట్‌పల్లి, నవంబర్ 13 : నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో శనివారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్‌రెడ్డి గార్డెన్స్‌లో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కస్తూరిబా పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల వితరణ

చురకలు విలేకరి,ఇబ్రహీంపట్నం,నవంబర్ 13 : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి సీలింగ్ ఫ్యాన్లను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం అందజేశారు. విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో సీలింగ్ ఫ్యాన్లను సమకూర్చారు. ఫ్యాన్లు అందచేసిన నాయకులకు పాఠశాల విద్యార్థినుల సౌకర్యం కోసం ముందుకొచ్చి ఫ్యాన్లు అందించడం పట్ల పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రజిత, సర్పంచ్ బద్దం గోపి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్, సింగిల్ విండో చైర్మన్ జిల్లాల పవన్, రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి, నాయకులు జెడి సుమన్, పొడేటి శేఖర్, పడాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల ఎస్సై నరేశ్‌కు ఉత్తమ అవార్డు



చురకలు విలేకరి, కొడిమ్యాల, నవంబర్ 13 : సూరంపేట గ్రామంలో ఇటీవల జరిగిన రాబరీ కేసును అత్యంత వేగంగా ఛేదించి,కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ పరంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను కొడిమ్యాల ఎస్సై ఏ. నరేశ్ కుమార్‌కు జిల్లా ఉత్తమ సబ్ ఇన్ స్పెక్టర్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆయనను అభినందించారు.

వెల్గటూర్ ఉప సర్పంచ్‌ను పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ

-గ్రామ సమస్యలపై ఎంపీ కి వినతిపత్రం



చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 13 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉపసర్పంచ్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గంద్ర ప్రతాప్‌రావు ఇటీవల మోచేతికి చికిత్స చేయించు కున్న సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ వెల్గటూర్‌లోని ఆయన ఇంటివద్దకు పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రతాప్‌రావు వెల్గటూర్ గ్రామ జగిత్యాల రోడ్డు నుండి పెద్దవాగు వరకు ఉన్న పశువుల బాటను సీసీ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కళ్యాణ మండపం ,భక్తుల సౌఖర్యార్థం షెడ్డునిర్మాణానికి ఎంపీ కోటానుండి నిధులు మంజూరుచేయాలనికోరుతూ వినతిపత్రం అందజేశారు. వెల్గటూర్ మండల కేంద్రంలో సబ్ పోస్ట్ ఆఫీస్ లేకపోవడం తో పూర్తిస్తాయిలో ప్రజకు పోస్టల్ సేవలు అందడం లేదని ప్రస్తుత పోస్ట్ ఆఫీస్ ను సబ్ పోస్ట్ ఆఫీస్ గా అబ్ గ్రేడ్ చేసేందుకు చర్యలు చేపట్టాల ని కోరారు, మండలంలోని శాతవాహన తొలి రాజధాని కోటిలింగాల చారిత్రక ప్రదేశం లో శాతవాహన చరిత్రను బావితరాలకు అందించేలా పురావస్తు శాఖ ఆధ్వర్యంలో మ్యూజియం ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత చారిత్ర క అభిమానులు ఎంపీ వంశీ కృష్ణకు వినతిపత్రం అంద జేశారు.మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ మహా శివరాత్రి సందర్భంగా కోటిలింగాల ఆలయంలో స్వామివారి సేవకు రథం ఏర్పాటుకు సహకరించాలని, ఈ ప్రాంత పుణ్యక్షేత్రాలను అనుసంధానం చేస్తూ రైల్వే లైన్ మంజూరి చేయాలని ఎంపీ ని కోరారు.పై సమస్యల పరిష్కారానికి ఎంపీ వంశీకృష్ణ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, కోటిలింగాల,తాళ్ల కొత్త పేట సర్పంచ్‌లు కోటయ్య, సుధాకర్ స్తంభంపల్లి ఉప సర్పంచ్ యాగండ్ల గంగరాజం నాయకులు కాడే సూర్యనారా యణ, రేగుంట నర్సయ్య, కుమ్మరి వెంకటేష్, యువత సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

-మరమ్మతుల నేపథ్యంలో పలు గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత





చురకలు విలేకరి,ఇబ్రహీంపట్నం, నవంబర్ 13 :జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లో రెండవ శనివారం సందర్భంగా శనివారం విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్ల మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. మేడిపల్లి వెస్ట్ 33 కేవీ ఫీడర్ పరిధిలో, ఇబ్రహీంపట్నం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతులు, మధ్య స్తంభాల ఏర్పాటు పనులు చేపట్టనున్నారు. ఇబ్రహీంపట్నం సబ్‌స్టేషన్ పరిధితో పాటు మేడిపల్లి వెస్ట్,బండలింగాపూర్,రాజేశ్వరరావుపేట, చెర్లకొండాపూర్, సత్తెక్కపల్లి, ఎర్రాపూర్, అమ్మక్కపేట, దబ్బా గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. కావున ఆయా గ్రామాల రైతులు, విద్యుత్ వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఇబ్రహీంపట్నం ఏఈ శ్రీరాములు సతీష్, మేడిపల్లి వెస్ట్ ఏఈ కట్ట ప్రశాంత్ లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని అదికారులు పెర్కొన్నారు.

లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు



-జిల్లా ఉప వైద్యాధికారి డా. జైపాల్ రెడ్డి

చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 13 : లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఉప వైద్యాధికారి డా. జైపాల్ రెడ్డి హెచ్చరించారు. జగిత్యాల పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను శుక్రవారం జిల్లా ఉప వైద్యాధికారి, మాతా శిశు సంరక్షణ అధికారి డా. ఎం. జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం ప్రకారం గర్భస్థ శిశువు ఆడ లేదా మగ అని నిర్ధారించి వెల్లడించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్లలో అల్ట్రాసౌండ్ యంత్రాలు, వైద్యుల అర్హత పత్రాలు, అనుమతులను పరిశీలించారు. ప్రతి నెల 5వ తేదీలోపు ఫారం–ఎఫ్ వివరాలను సంబంధిత పీహెచ్ సీలో తప్పనిసరిగా సమర్పించాలని, ఆన్ లైన్, ఆఫ్ లైన్ రికార్డులు ఒకే విధంగా ఉండాలని ఆదేశించారు. సెంటర్లలో ఇక్కడ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేయబడదు. లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయి అనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా, జైలు శిక్ష, వైద్య రిజిస్ట్రేషన్ రద్దు వరకు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉల్లంఘనలు గుర్తిస్తే నోటీసులు జారీ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో ఇన్ చార్జి డెమో ఏనుగంటి రాజేశం, జూనియర్ అసిస్టెంట్ వి. సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విలీనానికి ముందు

మౌలిక సమస్యలు పరిష్కరించాలి



చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 13 : ఇంటర్మీడియట్ ను పాఠశాల విద్యలో విలీనం చేయడాన్ని టీఎస్ యూటీఎఫ్ స్వాగతిస్తుందని, అయితే విలీనానికి ముందు పాఠశాలల్లోని మౌలిక సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకొవెల శ్యామ్ సుందర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ ను విలీనం చేసి నర్సరీ నుండి 12వ తరగతి వరకు ఒకే క్యాంపస్ లో నిర్వహించినంత మాత్రాన మౌలిక సమస్యలు పరిష్కారం కావని, పాఠశాల విద్యను నర్సరీ నుండి 4వ తరగతి వరకు ప్రాథమిక, 5 నుండి 8 వరకు సెకండరీ, 9 నుండి 12 వరకు హయ్యర్ సెకండరీ అని ముక్కలు చేసినంత మాత్రాన విద్యార్థుల సంఖ్య అమాంతం పెరగదని, నాణ్యమైన విద్య అందదని పేర్కొన్నారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించి తల్లిదండ్రులకు విశ్వాసం కల్పించాలని కోరారు.ప్రైవేటు విద్యా వ్యాపారాన్ని నియంత్రించకుండా, మౌలిక వసతుల కొరత తీర్చకుండా, ఉపాధ్యాయులు, అధ్యాపకుల సర్వీసు సమస్యలను పరిష్కరించకుండా విలీనం వల్ల ప్రయోజనం ఉండదని అభిప్రాయపడ్డారు. విధానపరమైన నిర్ణయాలు తీసుకునే ముందు అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని కోరారు.

47 కేసుల్లో సీజ్ చేసిన

19 కిలోల గంజాయి దహనం



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 13 : జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 47 కేసుల్లో సీజ్ చేసిన సుమారు 19 కిలోల గంజాయిని జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం దహనం చేశారు. దీని విలువ సుమారు రూ. 9.50లక్షలు ఉంటుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఎన్డీపీఎస్ చట్ట నిబంధనల ప్రకారం,పర్యావరణ కాలుష్య నియంత్రణ మార్గదర్శకాలను పాటిస్తూ ఇన్సినరేషన్ ప్రక్రియ ద్వారా దహనం చేశారు.డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ గా ఎస్పీ అశోక్‌కుమార్ వ్యవహరించగా , సభ్యులుగా అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఇన్ స్పెక్టర్లు శ్రీనివాస్, వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి సాగు, విక్రయాలు, రవాణాతో యువతను మత్తుకు బానిసలుగా చేస్తున్నారని, అలాంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నామని అన్నారు. అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, నిర్మూలనకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్,డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి,రాములు, రవికుమార్, ఇన్ స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మాణ పనులకు శ్రీకారం

- పారిశుద్ధ్య నిర్వహణకు సోక్‌పిట్లు ఎంతో దోహదం



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (13) : గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచి, మురుగునీటి సమస్యలను నివారించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శుక్రవారం సర్పంచ్ బద్దం గోపి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్, సహకార సంఘ చైర్మన్ జిల్లాల పవన్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, టీఏ, ఫీల్డ్ అసిస్టెంట్ కలిసి భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా, నీటిని భూమిలోకి ఇంకించే విధంగా కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వీటి ద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు దోమల వ్యాప్తి, అపరిశుభ్రత సమస్యలను కొంతమేర నివారించవచ్చన్నారు. గ్రామ ప్రజలు కూడా పారిశుద్ధ్యంపై అవగాహన కలిగి, గ్రామ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలు



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (13) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాల్లో పాల్గొని తమలోని ప్రతిభను చాటుకున్నారు.విద్యార్థుల ఉత్సాహాన్ని గమనించిన ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహిస్తూ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.విద్యార్థుల ఆటపాటలు, ప్రతిభా ప్రదర్శనలు, ఉత్సాహభరితమైన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందించి, వారి ప్రతిభను ప్రశంసించారు. బాలల దినోత్సవం విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో జన జాతీయ గౌరవ దివస్



చురకలు విలేకరి, కొడిమ్యాల,నవంబర్ 13 : కొడిమ్యాల మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ నంబర్-7లో జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని టీచర్ కట్ల అనసూర్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసిసిఈ డే , సీబీఈ ఈవెంట్స్ కు సంబంధించిన గిరిజన సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్వాడీ నిర్వహణ కమిటీని బలోపేతం చేస్తూ తల్లులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సంధ్య, రాధ, తల్లులు కవిత, నాంపల్లి అంజలి, నాంపల్లి శ్రీజ, గోగురి మనవ్వ, బల్ల సమత, మచ్చ రజని, జమున, కళావతి, ప్రీ-స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు విరాళం

-దివ్య పదినెట్టాంబడి బ్రహ్మ కలశాల నిర్వహణ





చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, నవంబర్ (13) : జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయ వ్యవస్థాపకులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో, శ్రీశ్రీశ్రీ హంపి పీఠదిపతి విరుపాక్ష విద్యారణ్య భారతి స్వాముల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా దివ్య పదినెట్టాంబడిపై ఏర్పాటు చేయనున్న బ్రహ్మ కలశాల నిర్వహణ నిమిత్తం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి దీక్షాపరులు, గురుస్వాములు అంకతి భరత్ కుమార్, అరె రమేష్, ద్యావర శెట్టి శివనందం లు వేరు వేరుగా రూపాయలు 25,116 విరాళంగా అందజేశారు.అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు భక్తులు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కార్యనిర్వహణ అధ్యక్షుడు గంగుల వివేక్, కమిటీ అధ్యక్షుడు దొమ్మటి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు అంకతి భరత్ కుమార్ విరాళం అందించిన స్వాములను అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు ఏడిపెల్లి మురళి, పుప్పాల రాజేష్,కోబ్బజి లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

- 185 మందికి నేత్ర పరీక్షలు.. 45 మందికి ఆపరేషన్ల కోసం తరలింపు



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, నవంబర్ (13) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేల్ముల శ్రీనివాసరావు నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది.కరీంనగర్‌లోని రేకుర్తి ఆసుపత్రికి చెందిన నేత్ర వైద్యుడు డాక్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో వైద్య బృందం 185 మందికి కంటి పరీక్షలు నిర్వహించింది. వీరిలో ఆపరేషన్లు అవసరమైన 45 మందిని మెరుగైన వైద్యం కోసం రేకుర్తిలోని ఆసుపత్రికి తరలించారు.ఈసందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేల్ముల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అందరి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలతో పాటు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, గుండె సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం గోపి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఏలేటి చిన్నారెడ్డి, లయన్స్ క్లబ్ సెక్రటరీ బొమ్మెల శివ, కోశాధికారి జోగ జగదీశ్వర్,తుక్కరాం, నాయకులు జేడీ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గాల ఎన్నిక



చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 13 : జగిత్యాల పట్టణ ముస్లిం సెంట్రల్ కమిటి అధ్యక్షుడు ఎంఏ. బారీ ఆధ్వర్యంలో శుక్రవారం ఈద్గా కమిటి, ఖిల్లా ఈద్గా కమిటిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా కమిటి అధ్యక్షునిగా మహమ్మద్ జుల్ఫేఖార్, ఖిల్లా ఈద్గా అధ్యక్షునిగా షజ్జీ ఫెరోజ్, ఉపాధ్యక్షునిగా మహమ్మద్ ఇర్ఫాన్లను ఎన్నుకున్నట్లు, ఈ నియమాకాలు సత్వరమే అమలులోకి వస్తాయని ముస్లిం సెంట్రల్ కమిటి అధ్యక్షుడు ఎంఏ. బారీ తెలిపారు. వీరి ఎన్నిక పట్ల పట్టణానికి చెందిన పలువురు నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సెంట్రల్ కమిటి సభ్యులు, పలు మస్జీద్ల కమిటి సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చందనోత్సవం,మహాసంప్రోక్షణకు

స్పీకర్‌కు ఆహ్వానం



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 13 : కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈ నెల 15నుంచి 20వరకు వైభవంగా నిర్వహించనున్న చందనోత్సవం-మహాసంప్రోక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆలయ అధికారులు ఆహ్వానించారు.వికారాబాద్ క్యాంపు కార్యాలయంలో స్పీకర్‌ను కలిసి ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనా రెడ్డి, సూపరింటెండెంట్ సునీల్ కుమార్, వేద పండితుడు రాజేశ్వర శర్మ, ఉప ప్రధాన అర్చకుడు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్బిఐ ఎటిఎం చోరీ కేసును ఛేదించిన పోలీసులు

-పలు రాష్ట్రాల్లో ఏటీఎంలే లక్ష్యంగా వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా

-రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్,

-రిమాండ్‌కు తరలింపు



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 13 : డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ.... తేదీ 11.04.2026 తెల్లవారుజామున ఎల్లారెడ్డిపేటలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సమీపంలో ఉన్న SBI ATMలోకి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి, ూవీ యంత్రాన్ని ధ్వంసం చేసి అందులో ఉన్న రూ.6,06,100 నగదును చోరీ చేయడంతో పాటు ఏటీఎం యంత్రాన్ని సైతం ఎత్తుకెళ్లారు. ఈఘటనపై హిటాచీ పేమెంట్స్ సర్వీసెస్ కంపెనీ ఛానల్ మేనేజర్ దాడిగల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాడం జరిగింది.దర్యాప్తులో భాగంగా పోలీసులు జజుఎ ఫుటేజ్, సాంకేతిక మరియు ఇతర శాస్త్రీయ ఆధారాల ఆధారంగా నిందితులను రాజస్థాన్ కి.చెందినA1.బహదూర్ చౌకీదార్ ప్రతబరామ్ బవారీ , A2.గోపాల్ తేజారామ్ బవారీ లుగా గుర్తించి వారిని అదుపులోకి అరెస్ట్ చేసి విచారించగా గతంలో రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో పలు ఏటీఎం చోరీలకు పాల్పడినట్లు విచారణలో తెలాగా ఈరోజు నింధితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఈకేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి:

ఏటీఎంకేంద్రాలు, బ్యాంకులు మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసులకు సమాచారం అందించాలి. నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.వివరాలు వెల్లడించిన సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి.ఈసందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ... .తేదీ 11.04.2026 తెల్లవారుజామున ఎల్లారెడ్డిపేటలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సమీపంలో ఉన్న SBI ATM లోకి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి,ఏటీఎం యంత్రాన్ని ధ్వంసం చేసి అందులో ఉన్న రూ.6,06,100 నగదును చోరీ చేయడంతో పాటు ఏటీఎం యంత్రాన్ని సైతం ఎత్తుకెళ్లారు. ఈఘటనపై హిటాచీ పేమెంట్స్ సర్వీసెస్ కంపెనీ ఛానల్ మేనేజర్ దాడిగల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాడం జరిగింది.దర్యాప్తులో భాగంగా పోలీసులు CCTV ఫుటేజ్, సాంకేతిక మరియు ఇతర శాస్త్రీయ ఆధారాల ఆధారంగా నిందితులను రాజస్థాన్ కి.చెందిన A2.బహదూర్ చౌకీదార్ ప్రతబరామ్ బవారీ,A2.గోపాల్ తేజారామ్ బవారీలుగా గుర్తించి వారిని అదుపులోకి అరెస్ట్ చేసి విచారించగా గతంలో రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో పలు ఏటీఎం చోరీలకు పాల్పడినట్లు విచారణలో తెలాగా ఈరోజు నింధితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఈకేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి:

ఏటీఎంకేంద్రాలు, బ్యాంకులు మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసులకు సమాచారం అందించాలి. నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

మంథనిలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు



చురకలు ప్రతినిధి మంథని,నవంబర్ 13 : మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల నూతనంగా నియామకమైన ఓబీసీ మోర్చా పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు బోయిని నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్ ఆదేశాల మేరకు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా బోయిని నారాయణ మాట్లాడుతూ, మంథని నియోజకవర్గంలో బీసీల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని, రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. బీజేపీ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని, బీజేపీ ద్వారానే బీసీల అభ్యున్నతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలో బీసీలు అంతా బీజేపీ వెంట కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, మంథని నియోజకవర్గ కో-కన్వీనర్ నాంపల్లి రమేష్, ఓబీసీ మోర్చా మంథని మండల అధ్యక్షులు రేపాక శంకర్, ఓబీసీ మోర్చా మంథని పట్టణ అధ్యక్షులు గుడ్ల గురువేష్, బీజేపీ మాజీ మంథని పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, చిలువేరి సతీష్, బీజేపీ పట్టణ కార్యదర్శి సామల అశోక్, ఆయింటి మల్లేష్, మియాపురం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జి.ఎన్.ఎం నర్సింగ్ విద్యార్థికి ఆర్థిక సహాయం



చురకలు (పెద్దపల్లి జిల్లా ప్రతినిధి) కమాన్ పూర్ నవంబర్ 13 : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిసప్తగిరి కాలనీలో నివాసముంటున్న సిరివేన అక్షయ జివన్ఎమ్ నర్సింగ్ విద్యార్థికి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థి చదువుతున్న 3 సంవత్సరాల కోర్స్ కు సంబంధించిన ఆర్థిక సహాయం అందించడానికి గోదావరిఖని మేదర్‌బస్తి లోని చంద్రశేఖర్ కిరణ మర్చంట్ నిర్వాహకులు సిహెచ్ కిషోర్ తన తండ్రి సిహెచ్ చంద్రశేఖర్ జ్ఞాపకార్థం విద్యార్థి చదువుపించడానికి ముందుకు రావడం జరిగింది. ప్రతినెల 1000 రూపాయలు చొప్పున అమ్మాయికి ఇవ్వడం జరుగుతుంది.దీనిలో భాగంగా శుక్రవారం విద్యార్థికి 5నెల వేయి రూపాయలు ఆర్థిక సహాయం ను మాస్టర్ అక్షత్ వైభవ్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డా, సురభి శ్రీధర్ హాజరై మాట్లాడారు.వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని.దీనిలో భాగంగానే గోదావరిఖని సప్తగిరి ప్రాంతానికి చెందిన విద్యార్థికి జివన్ఎమ్ చదువు కోవడానికి మూడు సంవత్సరాలకు అయ్యే ఖర్చును సిహెచ్ కిషోర్ తన తండ్రి జ్ఞాపకార్థం ఆర్థిక సాయం చేయడం అభినందనీయ మన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం వేయి రూపాయలు ఆర్థికసాయం అందించడం జరిగిందని తెలిపారు.అమ్మాయి తల్లిదండ్రులు అమ్మాయి చిన్న వయసులోనే అనారోగ్యంతో చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో ఉంటూ విద్యార్థి యొక్క అమ్మమ్మ కూలిపని చేసుకుంటూ చదువుపించడం జరుగుతుందని తెలిపారు. అమ్మాయి చదువు కోసం తమ సంస్థను ఆర్థిక సాయం కోరగా సిహెచ్ కిషోర్ చంద్రశేఖర్ కిరణ మర్చంట్ నిర్వాహకులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు.విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం చేస్తున్న కిషోర్ కు తమ సంస్థపక్షాన కృతజ్ఞతలు తెలుపుకుంటు న్నామని సురభి శ్రీధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రామునిగుండాల కొండ శ్రీరామపాద శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం జనరల్ సెక్రెటరీ మేడి తిరుపతి, శ్రీదేవి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు రేషవేణి నాగేందర్ (నాగరాజు) చింతం కుమార్ స్వామి తోపాటు విద్యార్థి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 13 : కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రాజన్నపేట రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు బాపురెడ్డి కూతురు వివాహ మహోత్సవానికి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాదపూర్వ కలిసి శాలువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మటి నరసయ్య మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ నందికిషన్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు బండారి బాల్ రెడ్డి వంగ శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు,

ఫాదర్ తాటికొండ జోసెఫ్‌కు డాక్టరేట్ ప్రదానం

-ఆంగ్ల సాహిత్యంలో పీహెచ్‌డీ పట్టా అందుకున్న డయాసిస్ పాస్టరల్ సెంటర్ డైరెక్టర్

-అమితావ్ ఘోష్ నవలలపై పరిశోధనకు ఫాదర్ జోసెఫ్‌కు డాక్టరేట్



చురకలు ప్రతినిధి, వరంగల్ నవంబర్ 13 : వరంగల్ డయాసిస్ పాస్టరల్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తాటికొండ జోసెఫ్ ఆంగ్ల సాహిత్యంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టాను అందుకున్నారు. మధ్యప్రదేశ్‌లోని పీకే యూనివర్సిటీ ఆయనకు ఈ గౌరవాన్ని ప్రదానం చేసింది. ప్రముఖ రచయిత అమితావ్ ఘోష్ నవలలపై ఆయన రూపొందించిన "హిస్టోరిసిజం అండ్ మ్యాజికల్ రియలిజం ఇన్ సెలెక్ట్ నావెల్స్ ఆఫ్ అమితావ్ ఘోష్" అనే పరిశోధనాత్మక సిద్ధాంత వ్యాసాన్ని విశ్వవిద్యాలయం ఆమోదించి డాక్టరేట్‌ను ప్రకటించింది. ఈ మేరకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ జితేందర్ కుమార్ మాలిక్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. 2022--2023 విద్యా సంవత్సరంలో పరిశోధనకు నమోదు చేసుకున్న ఫాదర్ జోసెఫ్, గైడ్ డాక్టర్ కవిత అగ్నిహోత్రి పర్యవేక్షణలో తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు.

21 ఏళ్ల ఆధ్యాత్మిక, విద్యా సేవలు:

స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన ఫాదర్ తాటికొండ జోసెఫ్ 2005లో వరంగల్ కతోలిక పీఠానికి గురువుగా అభిషిక్తులయ్యారు. గత 21 సంవత్సరాలుగా డయాసిస్ పరిధిలో ఆధ్యాత్మిక, సామాజిక మరియు విద్యా రంగాల్లో విశేష సేవలందిస్తున్నారు. ప్రస్తుతం వరంగల్ ఫాతిమా నగర్‌లోని డయాసిసన్ పాస్టరల్ సెంటర్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.?డాక్టరేట్ సాధించిన ఫాదర్ జోసెఫ్‌ను వరంగల్ పీఠాధిపతి, గురువులు మరియు విశ్వాసులు ప్రత్యేకంగా అభినందించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని విద్యా, ఆధ్యాత్మిక సేవలు అందించాలని ఆకాంక్షించారు.

నిధులు కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతి



మంథని, నవంబర్ 13 : మంథని పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టాల్సిన 5 ముఖ్యమైన పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు గుండా రాజు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.గోదావరి పుష్కర ఘాటు వద్ద భారీ శివుని విగ్రహ ఏర్పాటు,మంథని గోదావరి పుష్కర ఘాటుకు కీ.శే. పాదరావు, మాజీ స్పీకర్ పేరు నామకరణం చేయుట, బోయినిపేటలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, బోయినిపేట లక్ష్మీ దేవర ఆలయానికి కాంపౌండ్ వాల్ నిర్మాణం, బోయినిపేటలో పట్టణ దవాఖానాకు భవన నిర్మాణం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా గుండా రాజు మాట్లాడుతూ, మంథని గోదావరి పుష్కర ఘాటును ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, బోయినిపేటలో తాగునీటి,వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 13 : రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మూడు రోజుల క్రితం ఓ కార్యక్రమానికి హాజరైన సమయంలో ఫ్లెక్సీ బ్యాండ్ కాలికి తగలడంతో ఆది శ్రీనివాస్ గాయపడ్డారు. దీంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయన అనంతరం తిరిగి వచ్చిన నేపథ్యంలో ఎల్లారెడ్డిపేట మండల నాయకులు ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మేడిపల్లి దేవానందం, వైస్ చైర్మన్ నందికిషన్, డైరెక్టర్ ఇమామ్ బాయి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్‌రెడ్డి వంగ శ్రీకాంత్ రెడ్డి,తదితరులు ఆది శ్రీనివాస్‌ను పరామర్శించారు.

లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 13 : లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పేర్కొన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో పవన్ కావ్య ల ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు.మొదటి విడతతో పాటు రెండో విడతలోనూ అర్హులందరికీ మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని ప్రణవ్ హామీ ఇచ్చారు.నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

-ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేపాడి కౌశిక్ రెడ్డి



చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 13 : వీణవంక మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. . రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు,టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని,తూకంలో ఎలాంటి తేడాలు రాకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి హాజరు:

అనంతరం మండల కేంద్రంలోని కోండ్ల పవన్-కావ్య దంపతులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించుకున్న నూతన గృహప్రవేశ వేడుకకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన దంపతులకు ఆయన పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ దాసారపు సరోజన, ముసిపట్ల తిరుపతి రెడ్డి, రాయిశెట్టి లత,నీల కుమారస్వామి,ఐకేపీ సీసీలు ఆనంద్, ఘన శ్యామ్, మహిళా సంఘ సభ్యులు, హమాలీ సంఘ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బీజేపీ నాయకుడి కుమారుడి దుర్మరణం

-ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొన్న బైక్.. ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు
-సముద్ర లింగాపూర్‌లో విషాదచాయలు



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 13 : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుల్లో ఒకరు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మరో యువకుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది.వివరాల్లోకి వెళితే.. బైక్‌పై ఇద్దరు యువకులు వెళుండగా, ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో బైక్ వెనుక కూర్చున్న సముద్ర లింగాపూర్ గ్రామానికి చెందిన జావీద్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ ప్రాణాలు కాపాడలేకపోయారు.మృతుడు జావీద్ సముద్ర లింగాపూర్‌కు చెందిన బీజేపీ నాయకుడు వాజిద్ హుస్సేన్ కుమారుడిగా తెలిసింది. మరో యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. జావీద్ మృతితో సముద్ర లింగాపూర్ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. యువకుడి మృతిపట్ల స్థానికులు, బీజేపీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జావిద్ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్‌లో పరామర్శ.. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న జావిద్ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు వాజిద్ భాయ్ కుమారుడైన జావిద్ మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది.జావిద్ మృతి విషయం తెలుసుకున్న బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి సిరిసిల్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకొని వాజిద్ భాయ్‌ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అనంతరం ఈ విషాద ఘటనను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి వాజిద్ భాయ్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు స్వయంగా వారి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను కలుస్తానని తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, గంభీరావుపేట మండల అధ్యక్షుడు కోడె రమేష్, యువమోర్చా నాయకుడు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నిన్న కనిపించకుండా పోయిన బాలిక...

నేడు బావిలో విగత జీవిగా తేలియాడుతూ

-ముస్తాబాద్‌లో విషాదం నింపిన మూడేళ్ల చిన్నారి అమ్ములు మృతి



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 13 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండల కేంద్రంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇంటి ముందు ఆడుకుంటూ అకస్మాత్తుగా కనిపించకుండా పోయిన మూడేళ్ల చిన్నారి అమ్ములు వ్యవసాయ బావిలో విగతజీవిగా కనిపించింది. నిన్నటి వరకు తమ కళ్లముందే నవ్వుతూ, ఆడుకుంటూ తిరిగిన చిన్నారి.. నేడు శవమై బావిలో తేలడంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.

ఆడుకుంటూ వెళ్లి బావిలో పడి..

ముస్తాబాద్ మండల కేంద్రంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఓ కుటుంబానికి చెందిన అమ్ములు (3) స్థానిక నవజ్యోతి పాఠశాల సమీపంలో ఇంటి ముందు ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు సమీపంలోని వ్యవసాయ బావిలో పడిపోయింది. చిన్నారి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో బావిలో చిన్నారి ఉన్నట్లు గుర్తించారు.స్థానికులు వెంటనే చిన్నారిని బయటకు తీసేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

కన్నీరుమున్నీరుగా కుటుంబ సభ్యులు.

అల్లారుముద్దుగా పెంచుకుంటున్న మూడేళ్ల చిన్నారి అకాల మరణంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తమతోనే ఉండాల్సిన పసిపాప విగతజీవిగా మారడంతో కుటుంబ సభ్యుల ఆవేదన వర్ణనాతీతంగా మారింది. ఈ విషాద ఘటనతో ముస్తాబాద్‌లో విషాదచాయలు అలుముకున్నాయి.చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

చిన్నారుల భద్రతపై ఆందోళన.

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ బావులకు సరైన రక్షణ ఏర్పాట్లు లేకపోవడం చిన్నారుల భద్రతకు ప్రమాదకరంగా మారుతోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా వ్యవసాయ బావుల చుట్టూ రక్షణ కంచెలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.మూడేళ్ల అమ్ములు మృతి స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.



కోరుట్లలో భూకబ్జాలను ఇకపై సహించేది లేదు

-వార్డు 19లో నిరుపేద కుటుంబం ఇంటి కూల్చివేత ఘటనను ఖండించిన ఎంఐఎం పార్టీ
-బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం: ఎంఏ రఫీ



చురకలు ప్రతినిధి,కోరుట్ల, నవంబర్,13 : పట్టణంలో అమాయక ప్రజల భూములను అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నించే వారిని ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఎంఐఎం పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు ఎంఏ రఫీ స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.కోరుట్ల పట్టణంలోని 19వ వార్డు, తాళ్లచెరువు సమీపంలోని బీసీ ముస్లిం షాదీఖానా పక్కన నివసిస్తున్న ఓ నిరుపేద కుటుంబానికి చెందిన ఇంటిని మున్సిపల్ అధికారులు కూల్చివేసిన ఘటనను ఎంఐఎం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో పట్టణ అధ్యక్షుడు ఎంఏ రఫీ నేతృత్వం లో పార్టీ నాయకులు ఘటనాస్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.వారి వద్ద నుంచి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా ఎంఏ రఫీ మాట్లాడుతూ..బాధిత కుటుంబం గత సుమారు 60 ఏళ్లుగా ఆ స్థలంలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తోందని తెలిపారు.అయితే స్థానిక అధికార పార్టీ నాయకులు,కొందరు భూకబ్జాదారుల అండతో వారి ఇంటి స్థలాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఈ వ్యవహారం కోర్టులో విచారణలో ఉండగానే మున్సిపల్ అధికారులను తప్పుదోవ పట్టించి, ఎలాంటి పక్షపాతం లేకుండా వ్యవహరించాల్సిన అధికారులు ఏకపక్షంగా ఇంటిని కూల్చివేయడం దారుణమని మండిపడ్డారు.మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు హడావుడిగా తీసుకున్న నిర్ణయంపై ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అధికార బలంతో పేద ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే ఎంఐఎం పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ ఘటనను పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ,అక్బరుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లి,వారి చొరవతో బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని వెల్లడించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఎంఏ రఫీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ రఫీ, కార్యదర్శి అబ్దుల్ వాజిద్, అబ్దుల్ రహీం, హఫీజ్ ఖురేషి, మహమ్మద్ సల్మాన్, మహమ్మద్ సమీర్, షేక్ హాజీ, షేక్ అక్బర్, మహబూబ్ ఖాన్, మహమ్మద్ లాయఖ్, హమీద్, సయ్యద్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

-హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి
-టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ



చురకలు ప్రతినిధి మంథని, నవంబర్ 13 : రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులతో పాటు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రెస్ అకాడమీ ద్వారా అందిస్తున్న ఆర్థిక పరిహారాన్ని పెంచడంతో పాటు జర్నలిస్టుల కుటుంబాలకు అందించే పెన్షన్‌ను కూడా పెంచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇటీవల మంథనికి చెందిన సీనియర్ పాత్రికేయుడు పెండ్యాల రామ్ కుమార్ మృతిచెందగా, గురువారం ఆయన కుటుంబాన్ని విరాహత్ అలీ పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం మంథని ప్రెస్ క్లబ్‌ను సందర్శించి పాత్రికేయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విరాహత్ అలీ మాట్లాడుతూ.. వర్కింగ్ జర్నలిస్టు ఉద్యమాలకు ఎందరో నాయకులను అందించిన ఘనత మంథని ప్రాంతానిదని కొనియాడారు. నీతి, నిజాయితీతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించే జర్నలిస్టులంతా ఐక్యంగా ముందుకు సాగేందుకు మంథని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రెస్ క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, చేపడుతున్న కార్యకలాపాలు ఇతర ప్రాంతాల్లోని ప్రెస్ క్లబ్బులకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం జర్నలిస్టు ఎవరు? జర్నలిజం అంటే ఏమిటి? అని వెతుక్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, కొందరు మీడియా సంస్థలతో సంబంధం లేకుండా ప్రెస్ క్లబ్బుల పేరుతో గందరగోళం సృష్టిస్తూ జర్నలిజం గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మంచి లక్ష్యంతో, నిబద్ధతతో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులంతా ఏకమై మంథని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం ఆదర్శనీయమన్నారు. భవిష్యత్తులో ప్రెస్ క్లబ్ మరింత పటిష్టంగా ఎదగాలని, సొంత భవన నిర్మాణం కోసం సభ్యులంతా సమష్టిగా కృషి చేయాలని సూచించారు.రాష్ట్రంలో జర్నలిస్టులు వృత్తిపరంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఆరోగ్య భద్రత, సొంత ఇంటి కల నేటికీ నెరవేరని సమస్యలుగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిరంతరం ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం తగిన భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు అందించి, ఇళ్ల స్థలాలు కేటాయించి వారి కుటుంబాలకు భద్రత కల్పించాలని కోరారు. అలాగే విధి నిర్వహణలోనో, ఇతర కారణాలతోనో జర్నలిస్టులు మృతిచెందినప్పుడు వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ప్రెస్ అకాడమీ అందిస్తున్న పరిహారాన్ని పెంచాలని, అర్హులైన జర్నలిస్టుల కుటుంబాలకు అందించే పెన్షన్‌ను గణనీయంగా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించకుండా దశలవారీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు సంఘాల తరఫున ఇప్పటికే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, కోశాధికారి తగరం రాజు, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, సీనియర్ జర్నలిస్టులు కోమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, బాసాని సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో జన జాతీయ గౌరవ దివస్



చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 13 : జగిత్యాల ప్రాజెక్టు అర్బన్ మూడవ సెక్టార్ పరిధిలోని మిషన్ కాంపౌండ్ అంగన్వాడీ కేంద్రంలో జన జాతీయ గౌరవ దివస్ సందర్భంగా ఈసిసిఈ డే , కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్ కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ రాజశ్రీ మాట్లాడుతూ 3-6 ఏళ్ల చిన్నారులకు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాలు, గిరిజన నాయకుల సేవల గురించి అవగాహన కల్పించారు. తల్లులకు, కమ్యూనిటీ సభ్యులకు గిరిజనుల చరిత్ర, సంప్రదాయ ఆహార పదార్థాలు, చిరుధాన్యాలు, పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రాజశ్రీ, సూపర్ వైజర్ స్వరూపరాణి, అంగన్వాడీ టీచర్ మమత, ఆశా సావిత్రి, ఆయా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.


రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు



చురకలు విలేకరి,రాయికల్,నవంబర్ 13 : గృహ నిర్మాణంలో అనుమతులు ,సెట్ బ్యాక్ లేకుండా రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడితే శాఖపరమైన చర్యలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు.శుక్రవారం రాయికల్ పట్టణంలోని 9వవార్డు ఇటిక్యాల రోడ్డుకు ఎదురుగా ఉన్న రహదారిలో సెట్ బ్యాక్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టిన ప్రహరీ, మెట్లను మున్సిపల్ అధికారులు జెసిబి తో కూల్చివేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి,ప్రజా రవాణాకు ఆటంకం కలిగించే ఆక్రమణలను సహించబోమని పేర్కొన్నారు.రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణానికి సంబంధించి ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదు నేపథ్యంలో, ఎన్ఫోర్స్మెంట్ టీమ్ లీడర్ ఆదేశాల మేరకు సంబంధిత రోడ్డు ఆక్రమణను తొలగించడం జరిగిందన్నారు.రోడ్లను ఆక్రమించి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.రోడ్డును ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు.ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రహదారులపై ఆక్రమణలను తొలగించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ప్రభుత్వ స్థలాలు,రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగార్జున, టౌన్ టాలింగ్ అధికారి సూర్య తేజ,ఆర్అండ్బి అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గన్నారు.

పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు





చురకలు ప్రతినిధి,కమాన్ పూర్(అంతర్గాం) నవంబర్ 13 : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ ఆంగోత్ శ్రీనివాస్ నాయక్ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన 'స్వయం పాలనా దినోత్సవం'లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎదురయ్యే సవాళ్లను, బాధ్యతలను తాము స్వయంగా అనుభవించి తెలుసుకున్నామని అభిప్రాయపడ్డారు.అనంతరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తెచ్చిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక నృత్యాలు, కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి.ఈ సందర్భంగా పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ అంగోతు శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి విద్యార్థి తమ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, వినయ విధేయతలు, దేశభక్తి వంటి ఉన్నత భావాలనుపెంపొందించుకోవాలి అని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆంగోత్ శ్రీనివాస్ నాయక్, సీనియర్ పి.జి.టి సి.సబిత, ఉపాధ్యాయులు ఎం.రాజ్‌కుమార్,బి.సౌజన్య,వి. నాగవేణి,ఇ.శ్యామల,సిహెచ్.స్వరూప,ఎస్.వెంకటస్వామి,ఎం.స్వరూప, టి . సూర్యభగవాన్, పి.జగదీశ్వర్, సునీతాదత్తా, రజిని, జి.అఖిల్ కుమార్, సిహెచ్ శ్రీలత మరియు ఇతర బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు ముందస్తు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

గెలుపు ధీమాలో "కట్కూరి, పుల్లూరి" ప్యానెల్

-హుజురాబాద్ క్లబ్ ఎన్నికల్లో.. కొత్తవారి వైపు సభ్యుల చూపు
వార్ వన్ సైడేనా



చురకలు ప్రతినిధి హుజురాబాద్, నవంబర్ 13 : హుజురాబాద్ క్లబ్ ఎన్నికలు ఉత్కంఠను రేపుతున్నాయి. ఆదివారమే పోలింగ్ జరగనుంది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.గతంలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరగగా కానీ ఈసారి పోటీ అనివార్యమైంది.క్లబ్ గౌరవ అధ్యక్షునిగా మాజీ ఎంపీ లక్ష్మీకాంతరావు వ్యవహరిస్తున్నారు. ఆయన కృషితోనే క్లబ్ నిర్మాణం జరిగింది.

రెండు ప్యానళ్లు

హుజురాబాద్ క్లబ్ ఎన్నికల్లో రెండు ప్యానళ్లు పోటీ చేస్తున్నాయి. కట్కూరి మల్లారెడ్డి అధ్వర్యంలోని ప్యానెల్ ఒకటి కాగా..మరొకటి ముచ్చ నారాయణ రెడ్డి ప్యానెల్.కాగా మల్లారెడ్డి ప్యానల్ లో మెజారిటీ ఈసీ మెంబర్స్ స్థానాలకు బలమైన అభ్యర్థులు పోటీలో ఉండడంతో.. గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. నాగార్జున డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావు ఉపాధ్యక్ష పదవికి పోటీ చేస్తుండటంతో ఈ ప్యానెల్ కు మరింత బలం చేకూరింది. అలాగే కోశాధికారిగా ఆర్యవైశ్య సామాజిక వర్గం నుండి క్లీన్ ఇమేజ్ ఉన్న గర్రెపల్లి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శిగా మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మంద ఉమాదేవి భర్త మంద రమేష్ (ఆర్మే) పోటీ చేస్తున్నారు. ఈసీ మెంబర్లకు కూడా సీనియర్ పాత్రికేయులు కేశిరెడ్డి నరసింహారెడ్డి, గడ్డం ధర్మారెడ్డి,పండ్ల సమ్మయ్య, మేకల రాజిరెడ్డి,పొన్నగంటి శ్రవణ్ కుమార్, జున్నోజు రాజేందర్, అకినపల్లి అనిల్ కుమార్,విష్ణుదాసు గోపాలరావు, మాగంటి శ్రీధర్ తదితరులు పోటీ చేస్తున్నారు.

కొత్త కార్యవర్గం వైపు మెజారిటీ సభ్యుల మొగ్గు?

హుజురాబాద్ క్లబ్‌ను పునరుద్ధరించి అందులో సకల సౌకర్యాలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావుకు దక్కుతుంది. క్లబ్ లో స్విమ్మింగ్ పూల్,ఇండస్ట్రీడియం టెన్నిస్ కోర్టు,ఫంక్షన్ హాల్ జిమ్ లైబ్రరీ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అయితే పాత పాలకవర్గం సక్రమంగా పనిచేసింది.కాగా ఈసారి మాత్రం కొత్త సభ్యులకు అవకాశం ఇవ్వాలని ఇస్తే వారు ఉత్సాహంగా పనిచేస్తారని అభిప్రాయం సర్వత్ర సభ్యుల్లో వ్యక్తం అవుతోంది.సభ్యుల సంఖ్యను పెంచడంతోపాటు క్లబ్ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని క్లబ్‌కు పేరు రావడంతో పాటు పలువురు నిరుపేదలకు న్యాయం జరుగుతుందనే అభిప్రాయం ఉంది.

పాత్రికేయుల పోటీతో మరింత ప్రాధాన్యత

స్థానిక పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కట్కూరి మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేస్తుండగా,కేశిరెడ్డి నరసింహారెడ్డి, గడ్డం ధర్మారెడ్డి, విష్ణు దాస్ గోపాలరావు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ పదవులకు పోటీ చేస్తున్నారు.అయితే పాత్రికేయులు నలుగురు మల్లారెడ్డి ప్యానల్‌లోనే ఉండడం ఉత్కంఠను రేపుతోంది.

ఎక్కడ చూసిన "క్లబ్" చర్చే

హుజురాబాద్‌లో ఏ ఇద్దరు కలుసు కున్న క్లబ్ ఎన్నికల చర్చే జరుగుతోంది. క్లబ్‌లో అందరు ప్రముఖులు ఉండడం తో అందరి దృష్టి దీనిపై ఉంది.మొత్తం 326మంది సభ్యులు ఉండగా 90శాతం మంది ఓటు వేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మొదట ఏకగ్రీవానికి ప్రయత్నించినప్పటికీ వీలు కాలేదు. కాగా పోటీ చేస్తున్న వారు ఇప్పటికే క్లబ్ గౌరవ అధ్యక్షులు కెప్టెన్ లక్ష్మీకాంతరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఆశీస్సులు తీసుకున్నారు.కొంతమంది క్లబ్ ఎన్నికల్లో రాజకీయ నాయకుల ప్రమేయాన్ని తీసుకురావాలని ప్రయత్నించినప్పటికీ.. మల్లారెడ్డి వర్గం మాత్రం ఎందుకు దూరంగా ఉంది. పార్టీలకు అతీతంగా మల్లారెడ్డి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తన ప్యానెల్ సభ్యులతో అభ్యర్థులతో తిరిగి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఆయన ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది. హుజురాబాద్ క్లబ్ ఎన్నికలు స్థానిక ప్రజల్లో ఉత్కంఠ రేపుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏదేమైనా కొత్త టీం కు సభ్యుల మద్దతు ఉన్నట్లు చర్చ జరుగుతోంది.



నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



చురకలు ప్రతినిధి కరీంనగర్, నవంబర్ 13 :

రాబోయే రబీ 2026-27 సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళిక రూపొందించాలని,రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు.ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేని పరిస్థితుల నేపథ్యంలో వరి సాగును నివారించి ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, సూక్ష్మ సేద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిఎస్ కలెక్టర్లకు ఆదేశించారు.శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, విద్యాశాఖ, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, వీబీ జీ రామ్ జీ, పనుల పురోగతిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ పలు అంశాలను సమీక్షించారు .ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని,రబీ 2026-27 సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేనందున వరి సాగును నివారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. రైతులను ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లించాలని, సూక్ష్మ సేద్య విధానాలను ప్రోత్సహించాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణ, ఖరీఫ్ పంటల ఉత్పాదకత పెంపు, రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కెజిబివి, గురుకులాల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఎఫ్ఆర్ఎస్ విధానం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఇతర విద్యాశాఖ సిబ్బంది హాజరును నిరంతరం పర్యవేక్షిస్తూ, తక్కువ హాజరు నమోదవుతున్న మండలాలు, పాఠశాలలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నవంబర్ 2 నుంచి 11వ తేదీ వరకు నమోదైన FRS వివరాల ప్రకారం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సగటు హాజరు 73.68 శాతంగా నమోదైంది. మొత్తం 40,770 మంది విద్యార్థులకు గాను 40,403 మంది ఎఫ్ ఆర్ ఎస్ లో నమోదు కావడం ద్వారా నమోదు ప్రక్రియ దాదాపు పూర్తయినప్పటికీ, విద్యార్థుల వాస్తవ హాజరు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.మండలాల వారీగా పరిశీలించినప్పుడు కరీంనగర్ మండలంలో 65.18శాతం, జమ్మికుంటలో 69.83శాతం, కొత్తపల్లిలో 70.29 శాతం, హుజూరాబాద్‌లో 71.08 శాతం మాత్రమే హాజరు నమోదైంది. అదే సమయంలో గంగాధరలో 81.50 శాతం, తిమ్మాపూర్‌లో 80.41 శాతం హాజరు నమోదైంది. ఈ వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకుని తక్కువ హాజరు ఉన్న మండలాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని, పాఠశాలల వారీగా హాజరు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు.అదేవిధంగా నవంబర్ 12వ తేదీ నాటి వివరాల ప్రకారం పాఠశాలల సిబ్బంది హాజరు 80.52 శాతంగా నమోదైంది. తిమ్మాపూర్, రామడుగు, కరీంనగర్, గన్నేరువరం మండలాల్లో సిబ్బంది హాజరు తక్కువగా ఉన్నందున సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణను పెంచాలని కలెక్టర్ సూచించారు.

రబీలో ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి



-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 13 : రబీ 2026-27 సీజన్ లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేని నేపథ్యంలో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయం, విద్య, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, వీబీజీ రాంజి పనులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఐడీఓసీ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ వరికి బదులుగా ఉద్యాన పంటలు,ఆయిల్ పామ్, సూక్ష్మ సేద్యానికి ప్రోత్సహించాలని, పంటల వైవిధ్యీకరణ, రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రైవేటు మార్కెట్లో ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలని, కనీస మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ రైతులకు అందేలా చూడాలన్నారు.విద్యార్థుల హాజరు 90 శాతానికి పెంచాలని, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా పర్యవేక్షించాలని, ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వంటి డిజిటల్ వేదికలను వినియోగించుకోవాలన్నారు. రూసా 2.0, పీఎం ఉషా కింద 41 పనుల్లో 8 పూర్తయ్యాయని, 33 పురోగతిలో ఉన్నాయని, 87 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ.625 కోట్లు ఖర్చు చేశామని, 115 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, వీధి కుక్కల సమస్యను సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని, వీబీజీ రాంజి కింద నీటి సంరక్షణ పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లంపల్లి కాలువలు స్టేజ్-2,కలికోట సూరమ్మ ప్రాజెక్టుల భూసేకరణ నోటిఫికేషన్లు జారీ చేశామని సీఎస్ కు వివరించారు. భూసేకరణ వేగవంతం చేయాలని ఆర్ డీవోలను ఆదేశించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ ప్రసూనాంబ తదితరులు పాల్గొన్నారు.

వీణవంకకు పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలి



చురకలు విలేఖరి వీణవంక నవంబర్, 13 :

వీణవంక మండల కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుడు పత్తి వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ కి వినతిపత్రం అందజేశారు. మండలంలో ప్రభుత్వ స్థలం, పాత జెడ్పీహెచ్ఎస్ భవనం సహా అన్ని వసతులు ఉన్నాయని, కళాశాల ఏర్పాటుతో గ్రామీణ విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన బాల్మూరి వెంకట్ గారు త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి ఈ విషయాన్ని వివరిస్తానని హామీ ఇచ్చారు.